
జంగంరెడ్డిపల్లిలో ..


హన్వాడలో..


దేవరకద్రలో..


మరికల్‌లో..


జిల్లాకేంద్రంలో ప్రత్యేక అలంకరణలో స్వామివారు

జయ గోవింద హరే!


వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి


ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వరస్వామి

సాక్షినెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా వైష్ణవ ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి వేడుకలు వైభవంగా జరిగాయి. ఆలయాలన్ని భక్తులతో కిటకిటాలాడాయి. గోవిందా నామస్మరణతో ప్రాంగణాలు మార్మోగాయి. భక్తులు ఉత్తర ద్వారం నుంచి భగవంతుడిని దర్శించుని తన్మయంతో పులకించి పోయారు. శనివారం తెల్లవారు జాము నుంచే ఆలయాల వద్ద భక్తుల సందడి కనిపించింది.

జడ్చర్ల పట్టణంలోని వేంకటేశ్వరస్వామిని దాదాపు 12వేలమంది దర్శించుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త నరహరి భీంసేనాచార్య, అభివృద్ధి కమిటీ సభ్యుడు కొత్రమధు తదితరులు ఉన్నారు. ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి స్వామి వారిని దర్శించుకున్నారు. అర్చకులు పూర్ణకుంభతో ఆయనకు స్వాగతం పలికారు. గంగాపూర్ లక్ష్మీచెన్నకేశవస్వామి, జడ్చర్ల సకలదేవతల ఆలయం, రమాసహిత సత్యనారాయణస్వామి తదితర ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

దేవరకద్ర మండల కేంద్రంలోని చెన్నకేశవస్వామిని ఉత్తరద్వారం నుంచి భక్తులు దర్శించుకున్నారు. స్వామివారి పల్లకీసేవ వైభవంగా నిర్వహించారు. గండేడ్ పరిధిలోని వెన్నాచేడ్, కొంరెడ్డిపల్లి, జంగంరెడ్డిపల్లి, పగిద్యాల్, మన్సూర్‌పల్లి, అంతర్‌గంగ, మన్సూర్‌పల్లి తండా రుసుంపల్లి తదితర గ్రామాల్లోని ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. నవాబుపేట మరికల్ వేంకటేశ్వర ఆలయం, కల్మన్ కల్వలోని బాలాజీ ఆలయం, దరిపల్లిలోని తిరుమతనాథ దేవాలయం, చౌడూర్‌లోని వేంకటేశ్వర ఆలయాల్లో కార్యక్రమాలు నిర్వహించారు.

హన్వాడ మండలంలోని శ్రీబాలాజీ కొండ, చిన్నదర్పల్లిలో సమీపంలోని శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు.


జిల్లాకేంద్రంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో..


జిల్లాకేంద్రం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో..


సంకీర్తనలు ఆలపిస్తున్న భక్తులు


నమస్కరిస్తున్న యువతి


జిల్లాకేంద్రంలో..

'డబుల్' రోడ్డు పనులపై నిర్లక్ష్యం..


వేములలో కంకర వేసి వదిలేయడంతో చెలరేగుతున్న దుమ్ము

- ఆరేళ్లుగా నత్తనడకన సాగుతున్న పనులు
- 17.3కిలోమీటర్లకు ఆర్‌అండ్‌బీ ద్వారా రూ.17కోట్ల మంజూరు
- ఇప్పటి వరకు పూర్తయింది 5.5 కిలోమీటర్లే
- అసంపూర్తి పనులతో వాహనదారుల అవస్థలు

అడ్డాకుల: మూసాపేట మండలంలోని 44వ నంబర్ జాతీయ రహదారి నుంచి వేముల మీదుగా రాయచూర్ రోడ్డు వరకు చేపట్టిన డబుల్ రోడ్డు పనులు నత్తను తలపిస్తున్నాయి. పనులు మొదలై ఆరేళ్లవుతున్నా ఇప్పటికి సగం పనులు కూడా పూర్తి చేయలేదు. దీనివల్ల అసంపూర్తి పనులతో వాహనదారులు ఇక్కట్లకు గురవుతున్నారు. మూసాపేట మండలంలోని వేముల స్టేజీ వద్ద హైవే నుంచి వేముల, దేవరకద్ర మండలంలోని లక్ష్మింపల్లి, హజిలాపూరం, చౌదర్‌పల్లి మీదుగా రాయచూర్ రోడ్డు వరకు ఇంతకు ముందున్న బీటీరోడ్డును డబుల్ రోడ్డుగా మార్చేందుకు రోడ్లు, భవనాల శాఖ ద్వారా రూ.17కోట్లను మంజూరు చేశారు. 2017లో అప్పటి మంత్రి కేటీఆర్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసినా నేటికి పనులు పూర్తి కాలేదు. హైవే నుంచి వేముల వరకు పాత బీటీని తొలగించి కంకర వేశారు. రెండు, మూడేళ్ల తర్వాత వేముల గ్రామస్తుల ఆందోళనతో కాంట్రాక్టర్ వేముల వరకు డబుల్ రోడ్డు పనులను పూర్తి చేశారు. మధ్యలో గ్లాస్ కంపెనీ వద్ద కొంత దూరం కంకర వేసి వదిలేశారు.

5.5కిలోమీటర్లే రోడ్డేశారు..!

వేముల స్టేజీ నుంచి రాయచూర్ రోడ్డు వరకు సుమారు 17.3కిలోమీటర్ల దూరం డబుల్ లైన్ బీటీరోడ్డు వేయడానికి అప్పట్లో అధికారులు టెండర్లను ఆహ్వానించారు. 18.67శాతం తక్కువకు పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ ఆరేళ్ల వరకు కేవలం 5.5కిలోమీటర్ల దూరం మాత్రమే డబుల్ రోడ్డు పనులు పూర్తి చేయడం విమర్శలకు దారి తీస్తోంది. పాఠశాల నుంచి లక్ష్మింపల్లి రోడ్డు వరకు సుమారు అర కిలోమీటర్ దూరం సీసీరోడ్డు పనుల కోసం కంకర వేసి అసంపూర్తిగా వదిలేశారు. దీని వల్ల గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రోడ్డు పక్కన ఉండే ఇళ్లల్లో నివసించే వారు దుమ్మూధూళితో శ్వాసకోస వ్యాధులకు గురవుతున్నట్లు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే రోడ్డు పనులు మొదలైన తర్వాత బిల్లుల చెల్లింపులో జాప్యం జరుగడం వల్లే కాంట్రాక్టర్ పనులు పూర్తి చేయడం లేదని తెలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు పనులను పూర్తి చేయించాల్సిన అవసరముంది.

దుమ్ముతో అవస్థలు

మా ఊరిలో పాఠశాల నుంచి లక్ష్మింపల్లి రోడ్డు వరకు సీసీ రోడ్డు వేయాల్సి ఉంది. దాని కోసం కంకర వేసి వదిలేయడంతో రోడ్డుపై వాహనాలు వెళితే పెద్ద ఎత్తున దుమ్ము లేస్తోంది. రోడ్డు పక్కన ఉన్న ఇళ్లలోని వారు రోగాలకు గురవుతున్నారు.

–నాగేశ్వర్‌రెడ్డి, వేముల

నోటీసులు జారీ చేశారు

హైవే నుంచి రాయచూర్ రోడ్డు వరకు బీటీరోడ్డు పనులు అసంపూర్తిగా ఉన్నాయి. ఇప్పటి వరకు 5.5కిలోమీటర్ల దూరం రోడ్డు పనులు జరిగాయి. పనులు ఆలస్యమైనందుకు మా శాఖ ద్వారా కాంట్రాక్టర్‌కు నోటీసులు జారీ చేశారు. పనులు మొదలయ్యే విధంగా చూస్తాం.

–సంధ్య, డీఈఈ, ఆర్‌అండ్‌బీ

క్లుప్తంగా

సృజనాత్మకత పెంచాలి

గండేడ్: విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించాలని వెన్నాచేడ్ ఎంపీటీసీ రేణుక పేర్కొన్నారు. శనివారం వెన్నాచేడ్ నలంద పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. ప్రిన్సిపాల్ మాసయ్య తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు అక్షతలు

జడ్చర్ల: శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్య రామ మందిరం అక్షతలు గడప గడపకు అందజేస్తామని వీహెచ్‌పీ జిల్లా ఉపాధ్యక్షుడు కరకల జయపాల్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జనవరి 01 నుంచి 15 వరకు శ్రీరాముడి అక్షతల పంపిణీ ఉంటుందన్నారు. ఈనెల 26న స్థానిక హౌసింగ్‌బోర్డు కాలనీలో రామాలయం నుంచి నిమ్మబాయి గడ్డ ఆంజనేయస్వామి ఆలయం వరకు ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు వివరించారు. సురేశ్, అఖిల్‌రెడ్డి, నరేందర్‌గౌడ్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

మిస్ అవుతున్న సెల్‌ఫోన్స్ కార్గో వద్ద డీలర్స్ ఆందోళన

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలోగల ఆర్టీసీ కార్గో కేంద్రం నుంచి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు సెల్‌ఫోన్లు పార్సిల్ చేస్తే అవి అందడం లేదంటూ పలువురు మొబైల్ ఫోన్ డీలర్స్ శనివారం కార్గో వద్ద ఆందోళన నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రైవేట్ పార్సిల్‌ను కాదని ఎంతో నమ్మకంతో ఆర్టీసీ కార్గో ద్వారా మొబైల్ పార్సిల్‌ను పంపితే అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్గో సిబ్బందికి విన్నవిస్తే రెండు, మూడు రోజుల్లో పోతుందని చెప్పి సమాధానం చెబుతున్నట్లు తెలిపారు. డిపో మేనేజర్ వివరణ కోరగా రెండు పార్సిల్స్ మిస్ అయినట్లు తెలిసిందన్నారు. వాటిపై విచారణ చేస్తున్నామని పేర్కొన్నారు. మిస్ అయిన పార్సిల్ విలువ ప్రకారం అందజేస్తామని వివరించారు.

నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ

బాలానగర్: నర్సరీలలో పెంచే మొక్కలపై సర్పంచ్‌లు, కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని డీఆర్‌డీఓ పీడీ యాదయ్య అన్నారు. శనివారం మేడిగడ్డ తండా, సూరారం గ్రామాల్లోని నర్సరీలను పరిశీలించారు. బ్యాగింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఆయా గ్రామాల కార్యదర్శులతో, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందితో మండల కేంద్రంలోని ఎంపీడీఓ మీటింగ్ హాల్‌లో సమావేశం అయ్యారు. ఎంపీడీఓ కృష్ణారావు, ఏపీఓ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెన్నాచేడ్‌ను మండలంగా ప్రకటించాలి

గండేడ్: వెన్నాచేడ్‌ను మండల కేంద్రంగా ప్రకటించాలంటూ పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డికి నాయకులు వినతి పత్రం అందజేశారు. శనివారం పరిగి నియోజకవర్గ కేంద్రంలోని ప్రజాభవన్‌లో వెన్నాచేడ్ సర్పంచ్ పుల్లారెడ్డి మరికొంత మంది గ్రామస్తులు ఆయను కలిసి ఈ మేరకు విన్నవించారు. ఈ మేరకు పలు అంశాలను ఎమ్మెల్యేకు నాయకులు వివరాలు అందజేశారు. కార్యక్రమంలో పులిందర్‌రెడ్డి, గువ్వల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ రైతులకు సన్మానం

మహబూబ్‌నగర్ రూరల్: ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్ణ సహకారం అందించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని గ్రామ భారతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరుణాకర్‌గౌడ్ అన్నారు. శనివారం పట్టణంలోని శ్రీనివాస కాలనీలో రైతు దినోత్సవ వేడుకలకు ఆయన హాజరై మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు గ్రామ భారతి తనవంతు సహకారాన్ని అందిస్తుందని తెలిపారు. ఉమ్మడి జిల్లా నుంచి వచ్చిన సేంద్రియ రైతులను ఘనంగా సన్మానించారు. గౌరవ అధ్యక్షుడు కోట కృష్ణ సంజీవ, జిల్లా అధ్యక్షుడు రాజనరసింహా, ప్రతినిధులు మదన్‌గుప్తా, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పంటల మార్పిడితో లాభాలు

అడ్డాకుల: రైతులు పంటలనూ మార్పిడి చేసే పద్ధతిని అవలంభిస్తే మంచి ఫలితాలు లభిస్తాయని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ వాణిశ్రీ తెలిపారు. మూసాపేట మండల కేంద్రంలో రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని పంట మార్పిడిపై శనివారం అవగాహన కల్పించారు. పాలెం ఏరువాక కేంద్రం సమన్వయకర్త భరత్ భూషన్‌తో కలిసి ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం శాస్త్రవేత్తలు, ఏటను శాలువాలతో రైతులు సన్మానించారు. మండల వ్యవసాయాధికారి రాజేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ భాస్కర్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ శెట్టిశేఖర్, మూసాపేట, నిజాలాపూర్ గ్రామాలకు చెందిన రైతులు హాజరయ్యారు.

విద్యార్థులకు బ్యాగులు ప్రింటర్ పంపిణీ

మహబూబ్‌నగర్ రూరల్: కోటకదిర ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎన్నారై ఆల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బ్యాగులను పంపిణీ చేశారు. అలాగే రూ. 20 వేలు విలువ చేసే ప్రింటర్‌ను పాఠశాలకు ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లు రమ్య, హెచ్‌ఎం హరినాథ్, ఎంఎసీ చైర్మన్ ఎండీ ఖాజా, దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఉత్సవాలకు ముస్తాబు

దేవరకద్ర: మండల కేంద్రంలోని ప్రసన్న ఆంజనేయస్వామి ఉత్సవాలకు ఆలయాన్ని నిర్వహకులు ముస్తాబు చేశారు. రెండు రోజుల పాటు ఉత్సవాలు కొనసాగనున్నాయి. సోమవారం అఖండ భజనలతో ఉత్సవాలను ప్రారంభిస్తారు. మంగళవారం తెల్లవారుజామున రథోత్సవం నిర్వహించనున్నారు.

కనుల పండువగా నారసింహుడి కల్యాణం


వేడుకల్లో పాల్గొన్న భక్తులు

బాలానగర్: గౌతాపూర్‌లో శ్రీ విజయ లక్ష్మీ నర్సింహ స్వామి ఆలయంలో పీఠాధిపతి శ్రీ హరి బాలానందదాసు ఆధ్వర్యంలో స్వామి వారి కల్యాణోత్సవం కనుల పండువగా సాగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో చిన్నారులతో కూచిపూడి, భరతనాట్యం నృత్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకున్నాయి. స్వామివారి కళ్యాణోత్సవ అనంతరం రథోత్సవంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కందూర్‌లో కూరగాయల సంత ప్రారంభం

అడ్డాకుల: మండలంలోని కందూర్ గ్రామంలో శనివారం మొదటి సారి కూరగాయల సంత ప్రారంభమైంది. కందూర్‌తో పాటు చౌడాయపల్లి, వడ్డెపల్లి, సుంకరామయ్యపల్లి గ్రామాలకు చెందిన వారు మంగళవారం మూసాపేట సంతకు, బుధవారం అడ్డాకుల వారాంతపు కూరగాయల సంతకు వెళ్లి కూరగాయలు కొనుగోలు చేసేవారు. తాజాగా కందూర్‌లో ఏర్పాటు చేసిన సంతను స్థానిక సర్పంచ్ శ్రీకాంత్ ప్రారంభించారు. కందూర్‌లో కూరగాయల సంత మొదలు కావడంతో నాలుగైదు గ్రామాల ప్రజలకు సౌకర్యవంతంగా మారనుంది. ప్రతి శనివారం సంతను నిర్వహిస్తామని సర్పంచ్ శ్రీకాంత్ తెలిపారు.



క్రిస్మస్ వేడుకలు సంతోషంగా జరుపుకోవాలి


దుస్తులు పంపిణీ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి

చిన్నచింతకుంట: క్రిస్మస్ వేడుకలను ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం చిన్నచింతకుంట మండల కేంద్రంలో విందు, దుస్తుల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. జెడ్పీచైర్ పర్సన్ స్వర్ణసుధాకర్ రెడ్డి తహసీల్దార్ సువర్ణరాజు, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, మండల కోఆప్షన్ మెంబర్ మహిమూద్, నాయకులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ రూరల్: ప్రతి ఒక్కరూ ఏసు చూపిన మార్గంలో నడవాలని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ రాధా అమర్ అన్నారు. శనివారం హౌసింగ్ బోర్డు కాలనీలో రెమా చర్చి డైరెక్టర్ రెవ.బీఎస్ పరంజ్యోతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. వేడుకల్లో క్రిస్మస్ ప్రత్యేకతను చాటుకునేందుకు ప్రత్యేకంగా తయారు చేసిన మూడు అడుగుల క్రిస్మస్ కేక్ అందర్ని ఆకట్టుకుంది. ఫారిన్ తరహాలో రూపొందించి ప్రత్యేకతను చాటుకున్నారు తయారీదారు రాలు మేరి. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేసి కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పాస్టరు శివకుమార్, పెద్దలు దేవయ్య, లక్ష్మణ్, భరత్, శ్యామ్‌సుందర్, సిస్టర్స్ బ్లాండీన, ప్రైయిజీరాణి, బ్లెస్సీ, మహిమ, వాణితో పాటు కాలనీ వాసులు, విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్: క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని మున్సిపాలిటీలోని ప్రైవేట్ పాఠశాలల్లో శనివారం విద్యార్థులు, ఉపాధ్యాయులు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ జన్మదిన సందర్భంగా పాఠశాల విద్యార్థులు మేరీ మాతా వేషాధరణ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సాహితి కాన్‌సెప్ట్ స్కూల్ కరస్పాండెంట్ సత్యనారాయణ, ప్రిన్సిపల్ బసీరా బేగం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జడ్చర్ల టౌన్: జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి శనివారం పట్టణంలోని యంబిబేథని చర్చ్‌లో నిర్వహించిన క్రిస్మస్ దుస్తుల పంపిణీ, సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మీ, క్రిస్మస్ సెలబ్రేషన్స్ ఆర్గనైజింగ్ కమిటీ నియోజకవర్గ అధ్యక్షుడు నిత్యానందం, ఉపాధ్యక్షుడు విలియం బూత్, సభ్యులు పాల్గొన్నారు.



భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీలు



జడ్చర్ల టౌన్: పట్టణంలోని అక్షరకాన్సెప్ట్‌స్కూల్‌లో శనివారం సంస్కార భారతి ఆధ్వర్యంలో విద్యార్థులకు భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహించారు. శ్లోకాలను కంఠస్థం చేసిన విద్యార్థులకు సంస్కార భారతి తరపున సభ్యుడు రాధాకృష్ణ ప్రశంసాపత్రాలు అందజేశారు. ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

నవాబుపేట: గీతా జయంతిని పురస్కరించుకుని త్రైతసిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో విద్యార్థులకు భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహించారు. చౌడూర్, కొల్లూర్ గ్రామాల్లోనూ కార్యక్రమాలు చేపట్టారు. ఉత్సవ సమితి అధ్యక్షుడు బుచ్చిలింగం, నాగ్యానాయక్, వేణు, నర్సింములు, అక్షయ్, పురుషోత్తం, తిరుపతయ్య, రఘు, యాదిరెడ్డి, సర్పంచ్‌లు గోపాల్‌గౌడ్, రఘు, వెంకటేష్, చిగుళ్లపల్లి నర్సింహులు, వీరన్న, ఆశోక్, శ్రీనివాస్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్ మహబూబ్‌నగర్: సంస్కృత భారతి పాలమూరు జిల్లా ఆధ్వర్యంలో శనివారం స్థానిక వెంకటేశ్వరకాలనీలోగల శ్రీరామకృష్ణ మఠంలో భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు మెమొంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు డాక్టర్ భరద్వాజ్ నారాయణరావు, కోశాధికారి మోహన్ ప్రసాద్, వాసవీ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్, విజేత వెంకట్‌రెడ్డి, రామకృష్ణ సేవా సమితి జిల్లా ప్రతినిధి రాజ మల్లేష్, మలిశెట్టి నాగరాజు, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కేవీ.రాఘవన్ తదితరులు పాల్గొన్నారు.

పనులు ప్రారంభం

జడ్చర్ల టౌన్: నసురుల్లాబాద్‌లో శివాలయం వద్ద రూ.2లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ ప్రణీల్‌చందర్ ప్రారంభించారు. ఆలయం వద్ద శకటోత్సవం నిర్వహించేందుకు వీలుగా సీసీ రోడ్డును వేస్తున్నారు. వార్డుసభ్యుడు నరేందర్, బుజ్జయ్య, రాఘవేందర్, వెంకటేశ్‌తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

సంతకాల సేకరణ

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పాలమూరు యూనివర్సిటీ అభివృద్ధికి నిధులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పీయూ గేట్ వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. అధ్యక్షుడు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బస్సు నడపండి

దేవరకద్ర: గోపన్‌పల్లి గ్రామానికి అమ్మాపూర్ వనపర్తి బస్సును నడపాలని గ్రామ నాయకులు శనివారం మహబూబ్‌నగర్ డిపో మేనేజర్ సుజాతకు వినతి పత్రం అందజేశారు. ఈ బస్సు రావడం వల్ల అందరికీ సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు. వెంటనే బస్సు గ్రామంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు సురేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రాంబాబు ఉన్నారు.